క్లుప్తంగా

క్రికెటర్ అంబటి పూజలు



పట్నంబజారు: వినాయక చవితి వేడుకల్లో ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమా పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైఎస్సార్ ఆటో యూనియన్, నెహ్రూ నగర్, పాత గుంటూరుతో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబటి రాయుడు మాట్లాడుతూ సంప్రదాయాలకు పెద్దపీట వేయటంత పాటు, ప్రకృతిని కాపాడుకునే దిశగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించటం సంతోషదాయకమన్నారు. నూరి ఫాతిమా మాట్లాడుతూ ఆదిదేవుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. మంగళవారం రాజాగారితోట, శారదా కాలనీ, రాజగోపాల్‌నగర్ ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాలను నగర డెప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా ప్రారంభించారు.

మహిళ రిజర్వేషన్ బిల్లుపై హర్షం

గుంటూరు మెడికల్: లోక్ సభలో మహిళ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని బీజేపీ మహిళ మోర్చా నాయకురాలు యడ్లపాటి స్వరూపరాణి అన్నారు. మంగళవారం చంద్రమౌళినగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారతీయ మహిళల కల సాకారం చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నా అందరికి అభివృద్ధిని చేరువ చేసే మహిళ బిల్లు ఆమోదం నిజమైన సాధికారతగా పేర్కొన్నారు. సమావేశంలో బొల్లా ప్రగడ శ్రీదేవి, మంత్రి సుగుణ, నాగమల్లేశ్వరి, చావలి పద్మ, వెంకటేష్, రత్న పాల్గొన్నారు.

గర్భిణి మృతిపై బంధువుల నిరసన

గుంటూరు ఈస్ట్: గర్భిణి మృతికి కారణమైన భర్తపై చర్య తీసుకోవాలని బంధువులు మంగళవారం నిరసన తెలిపారు. మృతురాలి తల్లి శంకరలీల తెలిపిన వివరాలు.. రత్నగిరినగర్‌లో నిశ్శంకరరావు సుబ్బారావు, శంకరలీల దంపతుల కుమార్తె జనని(21) డిగ్రీ చదువుతున్న సమయంలో పల్నాడుజిల్లా నాదెండ్ల మండలం సాతులూరుకు చెందిన ఆటోడ్రైవర్ ఆనంద్‌తో కులాంతర వివాహం చేసుకుంది. గర్భిణి అయిన జనని భర్త పట్టించుకోకపోగా నెలల నిండిన ఆస్పత్రిలో చేర్పించలేదని ఆరోపించారు. భర్త నిర్లక్ష్యంతో చనిపోయిందని, చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్యులు జనని మృతిపై మెడికో లీగల్ కేసు నమోదు చేశారు.

స్టాఫ్‌నర్సుకు ఆర్థిక సాయం

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో మేల్ స్టాఫ్‌నర్సుగా విధులు నిర్వహిస్తున్న వేల్పుల విజయకుమార్ రాజస్థాన్‌లో ఈనెల 28 నుంచి అక్టోబరు 8వ తేదీ వరకు జాతీయ దివ్యాంగ క్రికెట్ టీ-20 కప్పు పోటీలకు ఎంపికయ్యాడు. క్రీడల్లో పాల్గొనేందుకు ఆర్థికసాయం కోసం ఎదురు చూస్తున్న సమయంలో గుంటూరు గ్లోబల్ ల్యాబ్ నిర్వాహకులు లక్ష్మణ్ రూ.10వేలు మంగళవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ చేతుల మీదుగా స్టాఫ్‌నర్సుకు అందజేశారు. మానసిక వైద్య విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.వెంకటకిరణ్, అడ్మినిస్ట్రేటర్ బి.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో వైద్యులు, రోగులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ చెప్పారు. సోమవారం రాత్రి క్యాంటీన్‌లో వైద్యులకు అందించే ఆహార పదార్థాలు నాణ్యత లేదని ఫిర్యాదు రావడంతో మంగళవారం క్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ చే శారు. ప్రపంచ రోగుల భద్రతా దినోత్సవంలో పాల్గొని పోస్టర్ ప్రజంటేషన్ పోటీల్లో ప్రశంసా పత్రాలు పొందిన నర్సింగ్ విద్యార్థులను సూపరింటెండెంట్ ఏకుల కిరణ్‌కుమార్ అభినందించారు.

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా..

- నగరంలో ఆధ్యాత్మిక శోభ
- వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు
- వీధి వీధిన కొలువుదీరిన గణనాథులు



బూరెలవారి వీధిలో చవితి పూజల్లో పాల్గొన్న మేయర్ కావటి మనోహర్‌నాయుడు

పాత గుంటూరు: జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై..జై. గణేశా, జైజై గణేశా..గణపతి బప్పా మోరియా నినాదాలతో గుంటూరు నగరం ఏకదంతుని నామస్మరణతో హోరెత్తింది. వినాయక చవితి ఉత్సవాలు నగరంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నగరంలో వీధి వీధిన ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని ప్రతిమలు, ఇంటింటా కొలువుదీరిన బొజ్జ గణపయ్య వేడుకలతో గుంటూరులో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ప్రధానంగా ఆర్ అగ్రహారం కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో వాసవీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ విజయ గణపతి నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. విగ్రహాన్ని తిలకించేందుకు పిల్లలు, పెద్దలు బారులు దీరారు. పాత గుంటూరు శ్రీ గుంటి విఘ్నేశ్వరస్వామి ఆలయం, పలు ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బూరెలవారి వీధి, నల్లచెరువు, క్లాత్ బజార్, డొంక రోడ్డు తదితర ప్రాంతాలతో పాటు అపార్ట్‌మెంట్లలో ఏర్పాటైన ఏకదంతుని విగ్రహాలు ఆకట్టుకున్నాయి. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. బూరెలవారి వీధిలో పూజల్లో పాల్గొన్న మేయర్ కావటి మనోహర్‌నాయుడు పాల్గొన్నారు.

మంత్రివారివీధిలో..

గుంటూరు ఎడ్యుకేషన్: మంత్రివారివీధిలోని అయ్యప్ప రెసిడెన్సీలో సోమవారం గణపతి నవ రాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు తాతాచార్యులు ఆధ్వర్యంలో 20 మంది దంపతులు పూజల్లో పాల్గొన్నారు. చలమయ్య కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలుగకుండా మట్టి గణపతిని ఏర్పాటు చేసి పూజించడం మంచి పరిణామమని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకుడు మద్ది రవికుమార్, అనిల్, గుప్తా, రాము, కిషోర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో..

నగరంపాలెం: గణనాథుడు ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నిండాలని జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్ ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయ(డీపీఓ) ఆవరణలో వినాయకుడి ప్రతిమను ఏర్పాటు చేశారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలో వినాయక చవితి వేడుకలు, ఊరేగింపులు, నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంటీ ఆర్ఐ రాజారావు పాల్గొన్నారు.

జెడ్పీలో గణపతి పూజ

గుంటూరు ఎడ్యుకేషన్: జెడ్పీ కార్యాలయంలో సోమవారం వినాయక చవితి వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా జి.సెక్షన్ పరిపాలనాధికారి విద్యాసాగర్‌రెడ్డి దంపతులు స్వామివారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. చవితి పూజా అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీ సీఈఓ జె.మోహన్‌రావు స్వామి వారి తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు.

అన్నదానం..

పట్నంబజారు: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గుంటూరు నగర డెప్యూటీ మేయర్ షేక్ సజీల గుంటూరు వారితోట, శీలంవారివీధి, రాజాగారితోటతో పాటు పలు ప్రాంతాల్లో నిర్వహించిన చవితి వేడుకల్లో సోమవారం పాల్గొన్నారు. అనంతరం సోమవారం నిర్వహించిన పలు అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు షేక్ షౌకత్ పాల్గొన్నారు.

చవితి పందిళ్లలో సందడి....

పట్నంబజారు: తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా కుమార్తె, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా సోమవారం జరిగిన వినాయక చవితి పందిళ్లలో వేడుకల్లో పాల్గొన్నారు. పలు పందిళ్లలో నూరిఫాతిమా చిన్నారులతో కలిసి చేసి సందడి.. చేశారు. అక్కడి చిన్నారులతో మమేకమై సంబరాల్లో మునిగిపోయారు.

14వ గణపతి మహోత్సవాలు..

పట్నంబజారు: వినాయక చవితి వేడుకల్లో వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యులు తాడిశెట్టి మురళీ మోహన్ సోమవారం పాల్గొన్నారు. శ్రీనివాసరావు తోటలో కాపు యువ నేత తిరుమలశెట్టి సాయినరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ గణపతి మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు మాదా రాధా, వీరమణి, కాసారాజేష్,దొడ్డి కోటి, గోపి, టిల్లు, స్థానికుల నూనె పవన్‌తేజ, చల్లా సాంబశివ రావు, నారదాసు విజయ్‌భాస్కర్, వెంకటేశ్వరరావు, వి.రత్నకుమారి, ఆర్ రామకృష్ణ, శివ పాల్గొన్నారు.

దశావతారంలో గణనాథుడు

నెహ్రూ నగర్: కేవీపీ కాలనీలో 21వ డివిజన్ కార్పొరేటర్ గురవయ్య ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు దశావతారంలో గణనాథుడు భక్తులకు దర్శనమిచ్చారు.

నెహ్రూనగర్ 7వ లైను యూత్ ఆధ్వర్యంలో..

గుంటూరు రూరల్: నెహ్రూనగర్ 7వ లైను యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు.

వన గణపతి అలంకరణలో వినాయకుడు

పాత గుంటూరు: ఆర్ అగ్రహారంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో వాసవి యూత్ ఆధ్వర్యంలో 25వ విజయ గణపతి నవ రాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం స్వామివారు వన గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమాలను అధ్యక్షులు తూనుగుంట్ల నాగేశ్వరరావు పర్యవేక్షించారు.



అయ్యప్ప రెసిడెన్సీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు



గణపతికి ప్రత్యేక పూజలతో..



బృందావన్ గార్డెన్స్ పద్మావతీ కల్యాణ వేదికపై పూజల్లో పాల్గొన్న భక్తులు

చవితి వేడుకల్లో ఎమ్మెల్యే ముస్తఫా

పట్నంబజారు: వినాయక చవితిని పురస్కరించుకుని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా సోమవారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చవితి పందిర్లలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్టీసీ కాలనీ, రెడ్ల బజారు, యాదవుల బజారు, యానాదుల కాలనీ, నెహ్రూ నగర్, సీతానగర్, మంత్రి వారి వీధి, ఆర్ అగ్రహారం, ఏటుకూరు రోడ్డు, రాజాగారి తోట, నందివెలుగు రోడ్డుతో పాటు పాత గుంటూరులోని పలు పందిర్లను సందర్శించారు.



చవితి పందిరిలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముస్తఫా



నెహ్రూనగర్ 7వ లైనులో ఏర్పాటు చేసిన వినాయక మండపం



జెడ్పీలో వినాయకచవితి పూజ చేస్తున్న విద్యాసాగర్‌రెడ్డి దంపతులు



దశావతారంలో గణనాథుడు



గుంటూరువారితోట.. వినాయకచవితి వేడుకలు



ఆర్ అగ్రహారంలో వన గణపతి అలంకరణ



చిన్నారులతో కలిసి సందడి చేస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి నూరిఫాతిమా

పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు జన్మదిన వేడుకలు

పట్నంబజారు: పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బృందావన్‌గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయంలో సోమవారం పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల నడుమ ఆయన కేక్‌ను కట్ చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, డెప్యూటీ మేయర్‌లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీల, డీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతా రామాంజనేయులు(లాలుపురం రాము), మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా హాజరయ్యారు. ఎమ్మెల్యే శంకరరావును గజ మాల, కిరిటీంతో సత్కరించారు. అనంతరం పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే శంకరరావు పడే తపన, నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్న తీరు ఎంతో గొప్పదన్నారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, డొక్కా, ఎమ్మెల్యే ముస్తఫా, గిరి మాట్లాడుతూ పేదలకు సాయం చేసే దిశగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న మనస్సున వ్యక్తి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అని కొనియాడారు. ఎమ్మెల్యే నంబూరు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే భాగ్యం తనకు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. తనపై అభిమానంతో జన్మదిన వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, జిల్లా చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), వెలుగూరి రత్నప్రసాద్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శంకరరావును సత్కరిస్తున్న మంత్రి నాగార్జున, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, డొక్కా, ఎమ్మెల్యేలు ముస్తఫా, గిరి

నగర సమగ్రాభివృద్ధే ధ్యేయం

మేయర్ మనోహర్‌నాయుడు



మేయర్‌తో భేటీ అయిన వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూరిఫాతిమా

నెహ్రూ నగర్: గుంటూరు నగర సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పాలక వర్గం కృషి చేస్తోందని స్టాండింగ్ కమిటీ చైర్మన్, నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. స్టాండింగ్ కమిటీ సమావేశం మేయర్ చాంబర్‌లో మంగళవారం నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ నగరంలో పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గుంటూరు నగరంలో ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల పరిశీలనలో గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా డివిజన్ల వారీగా ప్రాధాన్య క్రమంలో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణాలకు ఆమోదం తెలిపామన్నారు. విలీన గ్రామాల్లో నూతనంగా సిమెంట్ డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు ప్రత్యేక ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు సంకురి శ్రీనివాసరావు, షేక్ మహమూద్, కాండ్రుకుంట గురవయ్య, మల్లెబోయిన శ్రీవల్లి, పాపతోటి అంబేద్కర్, శ్యామల వెంకటరమణా దేవి, నగర పాలక సంస్థ డెప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, శ్రీనివాసరావు, ఎస్.ఈ భాస్కర్, ఎంహెచ్‌ఓ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

మేయర్‌తో సమావేశమైన నూరిఫాతిమా

తూర్పు నియోజకవర్గ పరిధిలో జరగాల్సిన అభివృద్ధి పనులపై నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఇంజినీరింగ్ అధికారులతో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా సమావేశమయ్యారు. సమావేశంలో ఎస్ఈ భాస్కరరావు, ఈఈలు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలి

పట్నంబజారు: నగరాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు చెప్పారు. ఈ మేరకు మంగళవారం మేయర్ చాంబర్‌తో నూతనంగా ఎంపికైన స్టాండింగ్ కమిటీ సభ్యులు దుశ్శాలువ, పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందించారు. షేక్ మెహమూద్, సంకురి శ్రీను, శ్యామల వెంకటరమణాదేవి, కాండ్రుకుంట గురవయ్య, మల్లెబోయిన శ్రీవల్లి, పాపతోటి అంబేద్కర్‌లు నూతనంగా స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించి తుది నివేదిక ఇవ్వాలి

నెహ్రూనగర్: కార్పొరేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాలను ఏఈఆర్‌ఓలు, సూపర్వైజరి అధికారులు పరిశీలించి, ఫైనల్ రిపోర్ట్ ఇవ్వాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ కీర్తి చేకూరి ఆదేశించారు. మంగళవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో ఏఈఆర్‌ఓలు, సూపర్వైజరి అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నగరంలోని రెండు నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలు ఉన్నదీ, లేనిది పరిశీలించి ఫైనల్ నివేదిక ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మరమ్మతులు చేయాల్సి ఉంటే ఏఈల దృష్టికి తెచ్చి పరిష్కరించాలని సూచించారు. బీఎల్‌ఓల దగ్గర నుంచి అందిన ఓటర్ల వెరిఫికేషన్ ఫారాలను కంప్యూటర్ ఆపరేటర్లు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సిబ్బంది ఎన్నికల సంఘం నుంచి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఏదైనా కారణంగా సెలవులో ఉన్నప్పటికీ ఫోన్‌లో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నుంచి అందే మార్గదర్శకాలను ఎన్నికల విభాగం ఎప్పటికప్పుడు ఎన్నికల విభాగం వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేయాలని కోరారు. ఎన్నిల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్‌ఓ, అదనపు కమిషనర్ పి.రోజా, డెప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డీసీపీ కోటయ్య, సూపరింటెండెంట్లు సాంబశివరావు, ప్రసాద్, పద్మ పాల్గొన్నారు.

గుంటూరు ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటాలి

మేయర్ కావటి



రవికుమార్‌ను సత్కరిస్తున్న మేయర్ కావటి

పట్నంబజారు: బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్‌లో అంతర్జాతీయ వేదికల్లో గుంటూరు ఖ్యాతిని చాటాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు ఆకాంక్షించారు. నవంబర్‌లో జర్మనీలో నిర్వహించనున్న అంతర్జాతీయ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన ఏటుకూరు గ్రామానికి చెందిన బాడీ బిల్డర్ నిశ్శంకరరావు రవి కుమార్‌ను మంగళవారం సంపత్‌నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేగా అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ కావటి మాట్లాడుతూ రవికుమార్ ఈ నెల 13 నుంచి 17వ తేదీ వరకు ఫిలిప్పీన్స్‌లోని సిబు నగరంలో జరిగిన ఆసియన్ బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించడం ద్వారా నవంబర్‌లో జర్మనీలో నిర్వహించనున్న అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావటం గుంటూరు నగరానికే గర్వకారణమన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే ప్రతి ఒక్కరూ విజేతలు అవుతారని, అందుకు నిదర్శనంగా రవికుమార్ అని చెప్పారు. రవికుమార్ ఏటుకూరు గ్రామం నుంచి అంతర్జాతీయ వేదిక పై సత్తా చాతుతున్నాడని, రానున్న కాలంలో ఆయన మరిన్ని విజయాలు సాధించడానికి అవసరమైన తోడ్పాటును అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు రాజేష్, రమేష్ పాల్గొన్నారు.

వినాయక చవితి సందడి

గుంటూరు నగరంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాడవాడలా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు చేశారు. విద్యుత్ అలంకరణ చేశారు. కొన్ని మండపాల వద్ద కరెన్సీ నోట్లతో వినాయకుడు భక్తులకు దర్శనమిచ్చారు.


–సాక్షి ఫొటోగ్రాఫర్, గుంటూరు



రామన్నపేటలో విగ్రహం..




రెడ్డి హాస్టల్‌లో వినాయకుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటం



కన్యాకాపరమేశ్వరి దేవస్థానంలో..



రామనాథ క్షేత్రం సెంటర్‌లో వినాయకుని విగ్రహం..



లాలాపేటలో..



సాకేతపురంలో..



అరండల్‌పేటలో..

నేడు హాస్యవల్లరి

లక్ష్మీపురం: అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల హాస్య ప్రియుల కోసం నిర్వహిస్తున్న హాస్య వల్లరి నవ్వు నవ్వించు కార్యక్రమం సెప్టెంబర్ 20 నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి కొండాశివరామిరెడ్డి మంగళవారం తెలిపారు. అవగాహన సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వినాయక చవితి వేడుకలు ముగిశాయి. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు దీవి హరిప్రసాద్ పాలొన్నారు.